News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :189 | ఖమ్మం | శనివారం, ఆగస్టు 15, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## వికసిత్ భారత్ కోసం దేశప్రజలంతా పనిచేయాలి

- సిందూర్ బలమైన సందేశం పంపింది
- సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో రైతులకు మేలు
- జ్యోతిబా పూలే, సావిత్రిబాయి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేశారన్న రాష్ట్రపతి
- మహిళా సాధికారత కోసం పాటుపడ్డారని ద్రౌపదీ ముర్ము



## రాష్ట్రపతి ప్రసంగం దేశ బలానికి నిదర్శనం

- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై రాష్ట్రపతికి ప్రధాని మోదీ ప్రశంసలు
- రాష్ట్రపతి ప్రసంగం దేశ సుస్థిరతను ప్రతిబింబిస్తోందన్న ప్రధాని
- గత పదేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రస్తావించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మహిళలు, యువత, పేదల సంక్షేమ పథకాలపై ప్రత్యేక ప్రస్తావన
- 2047 నాటికి వికసిత భారత్ సాధనకు సమిష్టి కృషికి పిలుపు





## భారత్ సహనాన్ని బలహీనత అనుకోవద్దు

- డిస్కవరీ డాక్యుసిరీస్ 'డీక్లాసిఫైడ్
- ఆపరేషన్ సింధూర్'లో మాట్లాడిన ఎన్ఎస్ఏ
- ఆపరేషన్‌లో శత్రు శిబిరాలు, ఉగ్ర పుట్టలు ధ్వంసం చేసినట్లు ధోబాల్ వెల్లడి
- పహల్గాం దాడిపై తొలిసారి మాట్లాడిన అజిత్ డోభాల్
- దాడి వెనుక సూత్రధారి ఎవరని ప్రధాని మోదీ అడిగారని వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ పేరిట 9 ఉగ్రశిబిరాలపై భారత్ దాడి
- నిందితులను వేగంగా గుర్తించిన నిఘా వర్గాలపై ప్రశంసలు

## ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో
# గ్లోబల్ సమ్మిట్

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు కేబినెట్ నిర్ణయం
- ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో
- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 సదస్సు
- సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటుకు నిర్ణయం



హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసింది. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ వివరాలు 2లో..

## కొలంబియాకు అండగా భారత్

- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థన, సింధూ జలాల ఒప్పందంపైనా కీలక ప్రకటన
- భూకంప బాధిత కొలంబియాకు 20 మెట్రిక్ టన్నుల వైద్య, సహాయక సామగ్రి పంపిన భారత్
- బంగ్లాదేశ్ డీజిల్ అభ్యర్థనపైనా స్పందించిన భారత విదేశాంగ శాఖ
- బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో పలు దేశాలకు ఆహ్వానాలు



## నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకోకండి

- నల్సార్ విద్యార్థుల అంశంలో బీసీఐపై సీజేఐ ఆగ్రహం
- బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం
- విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉంటుందన్న సీజేఐ సూర్యకాంత్
- వెనక్కి తగ్గిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా



## అత్యంత ప్రతిష్ఠాత్మకంగా
# గోదావరి పుష్కరాలు



- 'గోదావరి పుష్కరాలు-2027' నిర్వహణపై మంత్రి దుద్దిళ్ల సమీక్ష
- ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలి
- టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలి
- గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించింది

హైదరాబాద్

గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ మొదటి వారంలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. ఆ మేరకు టెండర్ ప్రక్రియను ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన 'గోదావరి పుష్కరాలు - 2027' కేబినెట్ సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ (సీతక్క), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి తదితరులు వివరాలు 2లో..



## 'రెడ్ లైన్' దాటితే వరల్డ్ మ్యాప్‌లోనే ఉండరు

- పాకిస్థాన్‌కు భారత నేతల తీవ్ర హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందంపై హెచ్చరించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్
- ఇది తమ దేశానికి 'రెడ్ లైన్' అని వ్యాఖ్య
- తీవ్రంగా స్పందించిన భారత రాజకీయ పక్షాలు
- దుస్సాహసాలకు పాల్పడితే భూమండలంపైనే లేకుండా పోతారని ఘాటు హెచ్చరిక
- ఉగ్రవాదం ఆపేవరకు ఒప్పందం పునరుద్ధరణ అసాధ్యమని భారత్ స్పష్టం

# చదువే ఆయుధం

- "మహనీయుల విగ్రహాలు చూసి వారి త్యాగాలు, స్ఫూర్తి పొందాలి
- యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం
- హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో జ్యోతిబా ఫులే, సావిత్రీబాయి ఫులే దంపతుల విగ్రహావిష్కరణ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- విద్యావ్యవస్థను సమూల ప్రక్షాళన చేశామన్న సీఎం
- అన్నివర్గాలు ఒకేచోట చదువు, జీవించడం వల్ల కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని
- చదువుతో తలరాత మారి సమాజంలో గుర్తింపు లభిస్తుందని



హైదరాబాద్

ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా ఫులే విధానాలను కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అన్నివర్గాలు ఒకేచోట చదువు, జీవించడం వల్ల కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందని చెప్పారు. చదువుతో తలరాత మారి సమాజంలో గుర్తింపు లభిస్తుందని వివరించారు. హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో బీసీ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన జ్యోతిబా ఫులే, సావిత్రీబాయి ఫులే దంపతుల విగ్రహాలను రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పాఠశాలల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్?మెంట్ నిధులను ముందే క్రెడిట్ చేస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచే దీన్ని అమలు చేస్తున్నామన్న ఆయన, కళాశాలల్లో అడ్మిషన్లు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లోనే ఫీజు జమ అవుతుందని తెలిపారు. సాంకేతిక నైపుణ్యం ఉన్నవారికే ప్రపంచం రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతోందన్న వివరాలు 2లో..

# నాకు, విద్యార్థులకు మధ్య జోక్యం చేసుకోకండి

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆదేశాలపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నల్సార్ లా వర్సిటీ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ నిలిపివేస్తూ బీసీఐ గురువారం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తాజాగా ఆయన స్పందించారు. విద్యార్థులకు నిరసన తెలిపే హక్కు ఉంటుందన్న సీజేఐ, తనకు, విద్యార్థులకు మధ్య బీసీఐ జోక్యం చేసుకోవద్దని కోరారు. తాను కూడా విద్యార్థి దశలో నిరసనల్లో చురుగ్గా పాల్గొన్నానని, శాంతియుతంగా గళాన్ని వినిపిస్తే అనుమతించాలని సూచించారు.



### విద్యార్థులకు లీగల్ ఎయిడ్ కోర్సుల్లో

విద్యార్థులంతా ఎన్‌రోల్ చేసుకోవాలన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, విద్యార్థులకు లీగల్ ఎయిడ్ కోర్సుల్లో ప్యానెల్‌గా అవకాశం కల్పిస్తామని, అందుకు సుప్రీంకోర్టు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నల్సార్ యూనివర్సిటీ విద్యార్థుల అంశంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. నల్సార్ విద్యార్థులు ఎక్కడైనా న్యాయవాదులుగా నమోదు చేసుకోవచ్చని బీసీఐ తెలిపిన సంగతి విధితమే.

### సోషల్ మీడియాలో తీవ్ర అభ్యంతరాలు

నల్సార్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు పెద్ద ఎత్తున లేఖలు రాసినట్లు వార్తలొచ్చిన నేపథ్యంలో ఆ వ్యవహారంపై 3 రోజుల్లోగా పూర్తి నివేదికను సమర్పించాలంటూ బార్? కౌన్సిల్ ఛైర్మన్? మనన్ ?కుమార్ మిశ్రా తొలుత వర్సిటీ వైస్ ఛాన్స్?లర్?ను ఆదేశించారు. ఈ ఘటనకు బాధ్యులపై పూర్తి నిర్ధారణకు వచ్చేంత వరకూ 2026 బ్యాచ్ విద్యార్థులను అడ్వొకేట్?లుగా ఎట్టి పరిస్థితుల్లోనూ నమోదు చేసుకోవద్దని అందులో పేర్కొన్నారు. దీనిపై కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్‌దాస్ తీవ్ర అభ్యంతరం తెలపడం, బీసీఐ సభ్యుడు, కేరళ న్యాయవాది మనోజ్ కుమార్ బహిరంగంగా వ్యతిరేకించడం, సోషల్ మీడియాలో తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో మనన్? కుమార్ మిశ్రా వెంటనే తన లేఖలోని కొన్ని అంశాలను సవరణ చేస్తున్నట్లు ప్రకటించారు.

### తప్పు చేయని వారికి ఇబ్బంది ఎందుకు?

లనల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్?లర్, అన్ని రాష్ట్రాల బార్ కౌన్సిళ్ల కార్యదర్శులకు బీసీఐ ఛైర్మన్ రాసిన లేఖపై బార్ కౌన్సిల్‌లో క్షుణ్ణంగా చర్చించామని, తాజా నివేదిక ప్రకారం నల్సార్ విశ్వవిద్యాలయానికి చెందిన అత్యధిక మంది విద్యార్థులకు ఈ విషయం తెలియదని, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్?ను అగౌరవపరిచే కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి వారు విముఖత చూపినట్లు కౌన్సిల్ సభ్యులంతా అభిప్రాయపడ్డారని సవరణ ఉత్తర్వుల్లో తెలిపారు. అందువల్ల నల్సార్ విద్యార్థులను న్యాయవాదులుగా నమోదు చేసే కార్యక్రమాన్ని ఆపేయాలంటూ ఛైర్మన్ జారీ చేసిన ఉత్తర్వులను సవరించాలని బీసీఐ నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

నల్సార్ యూనివర్సిటీ విద్యార్థులంతా తమకు నచ్చిన రాష్ట్రాల బార్ కౌన్సిళ్లలో పేర్లు నమోదు చేసుకోవచ్చన్న ఛైర్మన్ మనన్? కుమార్ మిశ్రా కొందరు అధ్యాపకులు, బయటి వ్యక్తులు అమాయక విద్యార్థులను రెచ్చగొట్టడంలో కీలక పాత్ర పోషించినట్లు విశ్వసనీయంగా తెలిసిందని అన్నారు. దీనిపై వర్సిటీ వీసీ సమర్పించే రిపోర్టు కోసం బార్ కౌన్సిల్ వేచి చూస్తోందని, ఆ నివేదిక అందిన తర్వాత తదుపరి కార్యాచరణ చేపడతామని తెలిపారు. తప్పు చేయని విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదనేదే తమ ప్రధాన ఉద్దేశమని సవరణ లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

# పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేని విధంగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 560 గజాల స్థలంలో అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చారని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో 109 ప్రాంతాలలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి, వాటిలో 69 వేల ఇండ్లను అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేసినట్లు వివరించారు. కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాలలో తాము ఇండ్లు నిర్మించామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు ఎక్కడ నిర్మించిందని ముఖ్యమంత్రి ప్రశ్నిస్తున్నారని, తమ వెంట వస్తే తాము నిర్మించిన ఇండ్లను ప్రత్యక్షంగా చూపిస్తామని సవాల్ చేశారు. కొల్లూరు ప్రాంతంలో ఒకేచోట 16 వేల ఇండ్లను నిర్మించామని, ఇది ఆసియా ఖండంలోనే అత్యధిక గృహ సముదాయం ఉన్న ప్రాంతం అని తెలిపారు. విద్యుత్, డ్రైనేజీ, రోడ్లు, లిఫ్ట్,




తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా ఇండ్లు నిర్మించినా ఎక్కడా తమ పేర్లు పెట్టుకోలేదని, కానీ లబ్ధిదారుల వద్ద రూ. 6 లక్షలు వసూలు చేస్తూ 'ఇందిరమ్మ ఇండ్లు' అని పేరు పెట్టుకోవడం ఏమిటని విమర్శించారు. ఎన్ని గజాల స్థలంలో ఇండ్లు నిర్మిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్ల కోసం దరఖాస్తుతో పాటు రూ. 10 వేలు చెల్లించాలని చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలు చెల్లించిన డబ్బులు ఇప్పటికీ రాలేదన్నారు. 22-ఏ జాబితాలోకి భూములు చేర్చి, పేదల భూములపై ఆంక్షలు పెట్టి, ఇప్పుడు మీ భూమి మీకే ఇప్పిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తలసాని మండిపడ్డారు. దీనిని అడ్డం పెట్టుకుని 30 నుండి 40 శాతం పర్సంటేజీల దందా ఎవరు చేస్తున్నారో అందరికీ తెలుసని, త్వరలోనే వారి వివరాలు బయటకు వస్తాయని హెచ్చరించారు.

రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తాము దేవుళ్లను ప్రార్థిస్తే, క్షుద్ర పూజలు చేశారంటూ ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడటం బాధాకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటానికి ఒక వేదిక కావాలనే ఉద్దేశంతోనే తెలంగాణ భవన్‌ను నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నిర్మాణం జరిగి 20 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ తెలంగాణ భవన్ ఒక 'జనతా గ్యారేజీ'లా మారిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

# మహబూబ్‌నగర్‌లో బ్రహ్మోస్ మిస్సైల్ యూనిట్

**మహబూబ్ నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని మూడు గ్రామాల్లో ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. జీనుగురాల, చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి పరిధిలో 416.18 ఎకరాల భూమిని గుర్తించి సర్వేలు నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చర్చల తర్వాత ఈ ప్రాజెక్టుపై ముందడుగు పడింది. ఈ యూనిట్ ద్వారా స్థానిక యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో రక్షణ రంగానికి సంబంధించిన ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు ప్రక్రియ వేగం పుంజుకుంటోంది. దేవరకద్ర మండలంలోని మూడు గ్రామాల్లో ఈ యూనిట్ కోసం 416.18 ఎకరాల భూమిని అధికారులు గుర్తించి, క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల సర్వే విజయవంతంగా పూర్తికాగా.. ప్రస్తుతం పట్టా భూముల పరిశీలన కొనసాగుతోంది. రాష్ట్రంలో రక్షణ రంగ తయారీ కేంద్రం ఏర్పాటు దిశగా ఇది అత్యంత కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. గత ఏడాది జూలైలో డీఆర్‌డీవో అధికారులు మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి భౌగోళిక పరిస్థితులను పరిశీలించారు. రవాణా సదుపాయాలు, రోడ్డు, రైలు మార్గాలు అనుకూలంగా ఉండటంతో పాలమూరు ప్రాంతం బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటుకు సరిగ్గా సరిపోతుందని భావించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో సమావేశమై ఈ ప్రాజెక్టుపై ప్రత్యేకంగా చర్చించారు. కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించడంతో రాష్ట్ర యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగి భూసేకరణ ప్రక్రియను ముమ్మరం చేసింది. దేవరకద్ర మండలంలోని జీనుగురాల, చౌదర్‌పల్లి, బస్వాయిపల్లి



గ్రామాల్లో 416.18 ఎకరాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు. చౌదర్‌పల్లిలో సర్వే నంబర్లు 295, 296 సహా బస్వాయిపల్లి, జీనుగురాల గ్రామాల్లో పట్టా భూముల వివరాలను సేకరించారు. సర్వేకు ముందే గ్రామ పంచాయతీల ద్వారా రైతులకు సమాచారం అందించి వారి సమ్మతితోనే పరిశీలనలు జరుపుతున్నారు. త్వరలోనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రైతులకు ఆమోదయోగ్యమైన నష్టపరిహారాన్ని నిర్ణయించనున్నారు. పాలమూరులో బ్రహ్మోస్ తయారీ కేంద్రం ఏర్పాటైతే ఈ ప్రాంత ఆర్థిక రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. ప్రధాన యూనిట్‌తో పాటు అనుబంధ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, లాజిస్టిక్స్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్, నాణ్యతా ప్రమాదాల విభాగాల్లో సాంకేతిక నిపుణులతో పాటు అడ్మినిస్ట్రేషన్, సెక్యూరిటీ విభాగాల్లో స్థానిక యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో గ్లోబల్ సమ్మిట్..

-మొదటిపేజీ తరువాయి

చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు.

ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు.

### మరికొన్ని కీలక నిర్ణయాలివీ..

వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది.

కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని ఈవీ (విద్యుత్తు వాహనాలు)గా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## చదువే ఆయుధం

-మొదటిపేజీ తరువాయి

సీఎం, అలాంటి వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియాలో ఉద్యోగాలు ఉన్నాయన్నారు. కృత్రిమ మేధ వల్ల నిపుణుల ఉద్యోగాలు పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంక్షోభాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలనే దానిపై అందరూ ఆలోచించాలన్నారు. అందుకే విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాన్ని నేర్పిస్తున్నామన్నారు. సాంకేతిక నైపుణ్యం సాధించిన వారికి జర్మనీ, జపాన్, సౌత్? కొరియా పంపిస్తామన్నారు. ఒలింపిక్స్‌లో మెడల్స్ సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగం, నజరానాలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. "మహనీయుల విగ్రహాలు చూసి వారి త్యాగాలు, స్ఫూర్తి పొందాలి. చదువే ఆయుధంగా మారుతుందని జ్యోతిబా పూలే గుర్తించారు. ప్రజా పాలనలో జ్యోతిబా పూలే విధానాలు కొనసాగిస్తున్నాం. చదువు ద్వారా తలరాత మారుతుంది, ఆత్మగౌరవం, సమాజంలో గుర్తింపు వస్తుంది. అన్ని వర్గాలు ఒకేచోట చదువు, జీవించడం ద్వారా కుల వ్యవస్థ నిర్మూలన సాధ్యం. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

### యువత చదువు, క్రీడల్లో రాణించాలి

జనగణన చేసి బలహీన వర్గాల లెక్క తేల్చిన తొలిరాష్ట్రంగా నిలిచి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలో లెక్కలు తెల్చి ఫిబ్రవరి 4న సోషల్? జస్టిస్ డేగా జరుపుకొంటున్నామన్నారు. కొందరు కులగణన, జలగననలో భాగస్వామ్యం కాలేదని కోర్టుకెక్కారన్నారు. అసెంబ్లీలో వ్యతిరేకించినా చట్టపరంగా కమిషన్ వేసి లెక్కలు తేల్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. బలహీనవర్గాల లెక్కలు తేల్చిన రాష్ట్రం మనదే తొలి, చివరిదన్నారు.

జనాభా లెక్కలు తేల్చాలంటే కులగణన చేయక తప్పని పరిస్థితి అన్న రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన వంటివి ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనది అని వివరించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్?కు బాటలు వేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ రెడ్డి వివరించారు. చదువులు, క్రీడలు, పరిపాలనలో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. పారదర్శక ప్రభుత్వాన్ని నడిపేందుకు సహకరించాలని కోరారు.

## అత్యంత ప్రతిష్టాత్మకంగా గోదావరి పుష్కరాలు

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాఖలవారీగా సన్నద్ధత, ఏర్పాట్ల పురోగతిని సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించాలని, అలాగే భద్రత మరియు సమన్వయం కోసం ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి కావాలని, అదే సమయంలో నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. పనుల పురోగతిని పరిశీలించేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పనుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షించేందుకు వీలుగా దేవాదాయ శాఖ అధికారులు ఒక ప్రత్యేక డ్యాష్‌బోర్డ్‌ను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి రోడ్డును అనుసంధానించాలని, ఎక్కడైనా రోడ్ల కనెక్టివిటీ లోపిస్తే వెంటనే గుర్తించి లోకల్ ఫండ్స్ నుంచి పనులు చేపట్టాలని చెప్పారు. అన్ని శాఖలు సమష్టిగా పనిచేస్తేనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పుష్కరాలను విజయవంతం చేయవచ్చని, శాఖల మధ్య సమన్వయ లోపం రాకుండా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఏర్పాట్లలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఎస్పీలు, పండితులతో పాటు సేవలందించేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద, ప్రైవేట్ సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యుల సలహాలను విధిగా పరిగణనలోకి తీసుకోవాలని, పుష్కర ఏర్పాట్లలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.



## జోగిపేట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.

- 31 బైక్స్ మరియు ఒక కారు స్వాధీనం
- 5 వేల విలువైన 10 కలప దుంగలను స్వాధీనం.
- అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు.
- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వహణ
- అసంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉంటే 8712659944 కి వాట్సప్ ద్వారా తెలియజేయాలి.
- ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్.



అదిలాబాద్ జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధిప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ లను నిర్వహించడం జరుగుతుందని ఇచ్చోడా రూరల్ సీఐ సిహెచ్ రమేష్ తెలిపారు. ఇచ్చోడ మండలంలోని జోగిపేట్ గ్రామం నందు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 31 ద్విచక్ర వాహనాలు, ఒక కారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఎటువంటి సరైన ధ్రువపత్రాలు లేని 5 వాహనాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మరియు 5 వేల విలువైన కలప స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇచ్చోడ సీఐ ప్రజలతో మాట్లాడుతూ అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సక్రమంగా జీవించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దొంగతనాలు, దోపిడీలు చేయకుండా, సత్ప్రవర్తనతో మెదలాలను తెలిపారు. గొడవలకు దారి తీసేలా ప్రవర్తించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నంబర్ ప్లేట్లు లేకుండా తిరగడం, దొంగ వాహనాలను కొనుగోలు చేయడం లాంటివి చేయవద్దని తెలిపారు. ఇదివరకే కేసులలో నమోదైన వారిపై సస్పెక్ట్ షీట్లు, రౌడీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, మిగిలిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు చిన్నప్పటినుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా ఎస్ హెచ్ ఓ కే నరేష్ కుమార్, ఎస్ఐలు శ్రీకాంత్, విక్రమ్, ఈశ్వర్, పోలీస్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

## హల్ద్వానీ ఘటనకు నిరసనగా ఆదిలాబాద్‌లో పాదయాత్ర ఁ సత్యాగ్రహం




అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి.......
హల్ద్వానీ ఘటనను నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పాదయాత్ర, సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు

హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీ ప్రాంగణాన్ని కొన్ని హిందూ అతివాద సంస్థలు గంగాజలంతో "శుద్ధీకరణ" చేసిన ఘటనను నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారికి సంఘీభావంగా ఏఐసీసీ పిలుపు మేరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పాదయాత్ర మరియు సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈరోజు ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగింది. అనంతరం బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి రాజ్యాంగ విలువలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. వివక్షాపూరిత చర్యలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యతిరేకిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ పాదయాత్ర, సత్యాగ్రహ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులతో, పరస్పర గౌరవంతో జీవించేలా సామాజిక ఐక్యతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డా. నరేష్ జాదవ్ గారు అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య గారు, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, మాజీ డిసిసి సాజిద్ ఖాన్ గారు,బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ గారు, ఇచ్చోడా మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్ గారు, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి గారు,మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గారూ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా గారూ,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ గారూ, ఓబీసీ విభాగం అధ్యక్షులు అంబకంటి అశోక్ గారూ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతి రాము గారు, ఆత్మ జిల్లా అధ్యక్షులు మునిగేలా నర్సింగ్ గారూ, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగేష్ దేవతడే గారు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్ గారు, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి హిమాభిషేక్ రెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి గారు,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు మల్యాల కరుణాకర్ గారు, బండి దేవదాస్ చారి గారు, అత్తర్ అలీ గారు, లక్ష్మారెడ్డి గారు, జాదవ్ వసంత్ గారు, ధర్మపురి చంద్రశేఖర్ గారు,జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ గారు జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు ఇమ్రాన్ బేగ్ గారు, మందాకిని గారు, కాడే సంతోష్ గారు, సిరాజుద్దీన్ గారు, మాజీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్ గారు, మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి గారు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబ్లె శివాజీ గారు,ఎస్సీ సెల్ ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడు చంద్రాల రాహుల్ గారు, ఎస్సీ సెల్ నార్నూరు మండల అధ్యక్షులు దశరథ్ గారు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్ గారు, ఆదిలాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ గారు, మావల మండల అధ్యక్షులు సురేష్ గారు, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ రావు గారు, నేరేడుగొండ మండల అధ్యక్షులు రాజు రెడ్డి గారు, సోనాల మండల అధ్యక్షుడు పోతన్నగారు, ఆదిలాబాద్ రూరల్ మండలాధ్యక్షులు వెంకట్ గారు, తాంసి మండల అధ్యక్షులు సంతోష్ గారూ, తలమడుగు మండల అధ్యక్షులు ప్రతాప్ గారు, ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి గారు, సత్నాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కినక బాపురావు గారు, బోత్ మండల అధ్యక్షులు మెరుగు బోజన్న గారు, జుంగాల భోజన్న గారు, ముస్తఫా గారు, దుబాయ్ సంజయ్ గారు, ఎల్టి భోజ రెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసిసి డా నరేష్ జాదవ్ గారిని సన్మానించిన డీసీసి సెక్రటరీ ఇమ్రాన్ బేగ్ గారూ



అదిలాబాద్ జిల్లా.. సి.కే న్యూస్ ప్రతినిధి....
ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతన డిసిసి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారిని జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఇమ్రాన్ బేగ్ గారు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ బేగ్ గారు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయస్థల సాధకుడు డాక్టర్ నరేష్ జాదవ్ గారని ఆయన పట్టు వదలని విక్రమార్కుడు ల జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కోసం హైదరాబాద్కు నిరంతరం ప్రయాణం చేస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంకు స్థలం కేటాయిస్తున్నట్టు జీవో జారీ చేసే అంతవరకు ఆయన కృషి చేశారని. దశాబ్దాల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి సొంత కార్యాలయం లేకపోవడంతో ఇన్ని రోజులు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు డాక్టర్ నరేష్ జాదవ్ గారి కృషి వల్ల కార్యకర్తలు అందరికీ ఒక సమావేశం ఏర్పరచుకోవడానికి తమ సమస్యలు తెలుపడానికి ఒక సొంత పార్టీ కార్యాలయం ఏర్పాటు ఎంతో దోహదం చేస్తుందని. జిల్లా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో డా నరేష్ జాదవ్ గారి పేరు నిలిచిపోతుందని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ యాదవ్ గారికి జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ఇమ్రాన్ గారు ధన్యవాదాలు తెలిపారు.

## డీసీసీ నూతన కార్యాలయం ప్రారంభం కార్యక్రమంలో హాజరైన ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కుంరం కోటేష్



ఆదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి ....ఈరోజు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన డీసీసీ కార్యాలయం ప్రారంభం పూజ కార్యక్రమంలో పాల్గొన్ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ గారికి సాల్వతో సన్మాన చేసిన
ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి లిఆదివాసీ ముద్దుబిడ్డ కుంరం కోటేష్ అధికార ప్రతినిధి చంటి గారు బోథ్ మాజీ మార్కెట్ చేర్మెన్ గంగారెడ్డి ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి బోథ్ నియోజకవర్గం మైనార్టీ చేర్మెన్ ముస్తపా గారు జిల్లా రాజ సెల్ విభాగం లక్ష్మిణ్ మహబూబ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భద్రాచలంలో జనసేన ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం...

భారీ బైక్ ర్యాలీతో తరలిరావాలని నాయకుల పిలుపు...

సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,భద్రాచలం నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు అల్లాడి వెంకటేశ్వరరావు, బండి రాంప్రసాద్ తెలిపారు. ఈ మేరకు భద్రాచలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. స్థానిక కేకే ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముందు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపేలా భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

### బ్రిడ్జి సెంటర్ నుంచి ర్యాలీ

భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా కేకే ఫంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని నాయకులు తెలిపారు.

### భవిష్యత్ కార్యాచరణపై చర్చ

నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటం, పార్టీ నిర్మాణం, భవిష్యత్ రాజకీయ కార్యాచరణతో పాటు పలు కీలక అంశాలపై సమావేశంలో చర్చించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన జనసేన చేపట్టనున్న సేవా, రాజకీయ కార్యక్రమాలకు ఈ సమావేశం నాంది కానుందని పేర్కొన్నారు.



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేసేందుకు సమావేశం దోహదపడుతుందని తెలిపారు.

నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసేనాని అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి బైక్ ర్యాలీ, అనంతరం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆదాయానికి పెద్దపీట బోథ్‌లో జోరందుకున్న మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్ రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలి ఆత్మ చైర్మెన్ గొర్ల రాజు యాదవ్



అదిలాబాద్ జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి....
రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు అనుకూల కార్యక్రమాల్లో భాగంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ బోథ్ మండలంలో కొనసాగుతోంది.

బోథ్ మేడి గ్రామానికి చెందిన రైతు నోముల భగవాన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ పాల్గొని ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా గొర్ల రాజు యాదవ్ మాట్లాడుతూ.. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలికంగా ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు చర్యలు చేపడుతోందన్నారు. రైతులు హార్టికల్చర్ శాఖ సూచనలతో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బోథ్ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో హార్టికల్చర్ శాఖ బుమయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నరసింహ దాస్, కాంగ్రెస్ యువ నాయకులు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి, సన్నీ రెడ్డి పాల్గొన్నారు. రైతులకు ఉపయోగపడే ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేయాలని వారు పేర్కొన్నారు.
కార్యక్రమంలో రైతు నోముల భగవాన్ రెడ్డి, స్థానిక రైతులు, ఉద్యాన శాఖ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ఒక్కరోజులోనే నిలబెట్టుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- కన్నుట్ట గ్రామస్తుల కోరిక తీర్చిన ఎమ్మెల్యే



బోథ్... సి.కే న్యూస్.బోథ్ మండలంలోని కన్నుట్ట గ్రామంలో నిన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అఖండ జ్యోతి కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే రేపటి నుంచే బస్సు సేవలు ప్రారంభిస్తానని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఈరోజు గ్రామానికి బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బస్సును చూసి గ్రామస్తులు ఆనందంతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గంగమల్లు, బోజరెడ్డి, రమణ, రాజు, బోజరెడ్డి, నవ్వ రవీందర్, రాములు, రామకృష్ణ, స్వామి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

## రైతులకు సోదరులకు అవగాహన సదస్సు.



సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.
భద్రాద్రి కొత్తగూడెం,టేకులపల్లి మండలం, లచ్చ గూడెం స్త్రజూ లో రైతులకు వ్యవసాయ అవగాహన సదస్సు మరియు గడ్డి చెరువును సందర్శించిన ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీ బోడ మంగీలాల్ నాయక్, ూణూ లాల్ చంద్, ూూ, అన్న పూర్ణ, ూజూ, రెహానా, సర్పంచ్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు జై కిసాన్

# వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించిన పోలీసులు...

- 08 మంది నిందితుల అరెస్ట్..
- ఒకరు అంతర్రాష్ట్ర నేరస్తుడు..
- రూ.26 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, వాహనాలు స్వాధీనం...



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులను పోలీసులు ఛేదించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశాయి. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు.

నిందితుల నుంచి సుమారు 150 గ్రాముల బరువున్న ఆరు బంగారు గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

మహిళలే లక్ష్యంగా..

ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబు అలియాస్ నాగేంద్ర తన సహచరులతో కలిసి రాత్రివేళ ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో మహిళల మెడలోని బంగారు గొలుసులను కట్ చేసి క్షణాల్లో ద్విచక్ర వాహనాలపై పరారయ్యేవారు. కొన్ని సందర్భాల్లో ముందుగానే వాహనాలను చోరీ చేసి వాటినే నేరాలకు ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు.

చోరీ చేసిన బంగారు ఆభరణాలను నిందితులు తమ వద్ద ఉంచుకోకుండా, ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు తేలింది. దర్యాప్తులో దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన 10 కేసులకు సంబంధించి కీలక ఆధారాలు లభించాయి.

ప్రధాన నిందితుడిపై 83 కేసులు

అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన 35 ఏళ్ల సున్నం నాగేంద్రబాబుపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 83 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతనితో పాటు వల్లూరి శాంతరాజు అలియాస్ రాజు, ఉకే భద్రం అలియాస్ వీరభద్రం, బెత్తి కార్తిక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి, కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ అలియాస్ సర్లమ్మలను అరెస్ట్ చేశారు.

వల్లూరి శాంతరాజుపై 11, ఊర లింగయ్యపై 12 దొంగతనం కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

అంతర్రాష్ట్ర నేరస్తుడు పరారీ

ఈ కేసులో మరో నిందితుడు తమ్మిశెట్టి బాలవీరస్వామి (50) ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాధాల గ్రామానికి చెందిన ఇతడిని అంతర్రాష్ట్ర నేరస్తుడిగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. అతని కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు కొనసాగుతోంది.

చోరీ వాహనాలతో వరుస నేరాలు

దమ్మపేట పరిధిలో వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని బంగారు నానుతాడు చోరీ చేయడంతో పాటు బూర్గంపాడు, పాల్వంచ రూరల్ పరిధుల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ వాహనాలతో బూర్గంపాడు, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులను అపహరించినట్లు దర్యాప్తులో తేలింది.

చంద్రుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి నుంచి 24 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నారు. ఇతర కేసుల్లో చోరీ చేసిన ఆభరణాలను కూడా నిందితుల సహకారంతో వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులకు ఎస్పీ అభినందన

వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజేశ్‌కుమార్, యయాతిరాజు, బాలస్వామినాథం, దేవ్‌సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకట్, ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాలకృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పంటలకి బీమా లేదు - రైతుకి ధీమా లేదాయె



**అదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి**

ఇంచార్జి మంత్రి మాటలు - వట్టివేనా

-""ఏడాది గడిచిన పరిహారం రాకపోయే" ----------------------------------- నేడు ఇచ్చోడా మండల కేంద్రంలో రైతులతో కలిసి దేశానికీ అన్నం పెట్టె అన్నదాతలు,

ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అందేవరకు అన్నదాతలకు ఆందోళన తప్పట్లేదు అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి తో ప్రతి సంవత్సరం పోరాడుతునే ఉన్నారు. కన్న బిడ్డను పెంచిన్నట్లు తమ పంటలను పెంచుతున్న రైతులకు పంట పెరిగి ఇంటికి వచ్చే దాక, పంట వచ్చేవరకు భరోసా లేని పరిస్థితి ఉందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. తన శక్తికీ మించి పంటలకు ఖర్చు చేస్తున్న రైతుకు ఒక్కోక్కసారి అప్పులే తన మెడకు పంటకుప్పలుగా మారుతున్నాయి. అయితే రైతుకు ఆపద కాలం ఆదుకునే పరిష్కారాల వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదు. ఒకవేళ రైతులు పండించే పంటలకు పంటల బీమాపతకం ఉంటే వారికీ ఒక రకమైనటువంటి ధీమా ఉండేది. కానీ రైతుల భావన అదే పంటల బీమా ఉన్నట్లయితే ప్రస్తుత కాలంలో ప్రతి విషయానికి ఇన్సూరెన్స్ కల్పిస్తున్న ప్రభుత్వము, దేశానికి అన్నం పెట్టె అన్నాదాతను రైతు పండించే పంటలకు పంటల బీమా ఇచ్చే దిశగా అడుగులు వెయ్యడం లేదని ఆయన అన్నారు.. అదే కేంద్ర ప్రభుత్వం 2016 ఏప్రిల్ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పతకాన్ని ప్రతి సంవత్సరం జులై నెలలో 11 లేదా 15 తేది వరకు పంటల బీమా నమోదుచేసుకునే అవకాశాము ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గత ప్రభుత్వం 2020 నుండి ఫసల్ బీమా యోజన పతకాన్ని అమలు చేయలేదు. నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్రములో ఎవరి అధికారంలోకి వచ్చిన ఈ పంటల బీమా పతకాన్ని అమలు చేయడం లేదు. ఈ భీమా అనేది రైతు పంటనష్ట నివారణకు దోహదపడుతుంది భారీ వర్షాలకు అలాగే క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతో పంటకు నష్టం వాటిల్లితే రైతులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా బీమా వర్తించేలా ఈ పథకాన్ని రూపొందించడం జరిగింది ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 20,806 ఎకరాల వరకు అతిభారీ వర్షం వల్ల పంట నష్టం జరిగింది. నది పరివాహక ప్రాంతంలో కోతకు గురైనా, ఇసుకమేటలు, వేసిన పంటలకి ఒక ఎకరాకి పది వేల రూపాయలు వస్తామని ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపెల్లి కృష్ణారావు అన్నారు. రైతులు దిగులు చెందవని అన్నారు. కానీ నేటి వరకు ఏ రైతుకి ఒక పైసా కూడా అందని పరిస్థితి ఉందని అయన అన్నారు. పత్తి, సోయాబిన్, మొక్కజొన్న, పంటలు అతి భారీ వర్షాలు,

తుఫాన్లు వంటి ప్రకృతి విపత్తులతో పంట నష్టపోయిన పంటలకు, ఈ ఫసల్ బీమా పతకం ఆపద కాలంలో అన్నదాతకు ఆదరించే అవకాశం ఉండేది. రైతుకి అకాల వర్షాలు వరదలు తుఫాన్లు కారణంగా పంట దెబ్బతిన్నా భీమా వర్తిస్తుంది. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పంటలకు పంటలకు భీమా అమలు చేస్తామని హామీలిచ్చి, తీరా పంట నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం అందిస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. పార్టీ మ్యానిఫెస్టో లోనూ పొందుపరిచారు అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సీజన్లు పూర్తయి నాలుగో సీజన్ వస్తున్నా పంటలబీమా అమలుకు చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు రాష్ట్రంలో పంటలబీమా అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకవైపు అకాల వర్షాలు, మరోవైపు కరువు కాటకాలతో పంటలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పంటల మీద పెట్టిన ఖర్చులు ఇప్పుడు రైతుల మెడ మీదకువచ్చి చేరుకున్నాయి. ఒకవైపు ప్రభుత్వం నుండి సహాయం అందక మరోవైపు పంటల బీమా లేకపోవడంతో దిక్కు తోచని స్థితిలో రైతంగం కొట్టుమిట్టడుతుంది. ఇప్పటికైనా మంత్రి వర్యులు ఇచ్చిన హామీని అమలు చేసి రైతులకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇందులో పాల్గొన్నవారు మాణిక్ రావ్, శివాజీ, రవి, గంగారాం, పోషన్న తదితరులుండిరి.

# పేదరికాన్ని జయించి పిహెచ్‌డీ పట్టా సాధించిన: కంచపోగు నాగరాజు




**సి కే న్యూస్ .**ఖమ్మం జిల్లా,కల్లూరు మండలం, పోచారం మారుమూల గ్రామమలో నివసిస్తూ చదువుపై అంకితభావంతో పేద వర్గాని జయించి, ౖాష్ట్ర.ణ పట్టాను పొందాలని,

తన పట్టుదల, కృషి, అంకితభావంతో ఉన్నత విద్యలో అరుదైన ఘనతను సాధించారు. వీటీ–ఏపీ యూనివర్సిటీ (ఎ×ు–ూౄ ఖఅఱఅజవతీంఱ్‌ఎ) నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

"కృత్రిమ మేధస్సు (ూ×) ఆధారిత హైబ్రిడ్ మోడళ్లను ఉపయోగించి డిప్రెషన్ వ్యాధిని గుర్తించడం, అనే అంశంపై పరిశోధన చేసిన నాగరాజు, తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి పిహెచ్‌డీ పట్టాను గురువారం అందుకున్నారు.. డాక్టర్.సాచినందన్ మోహంతి వారి మార్గదర్శకత్వంలో ఈ పరిశోధనను పూర్తి చేశారు.

సామాజిక, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఉన్నత విద్యలో అత్యున్నత స్థాయికి చేరుకున్న నాగరాజు సాధించిన ఈ విజయం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాగిలిగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చాట్ల రాజశేఖర్, గైడ్ డాక్టర్ సచినంద మహంతి నాగరాజును అభినందిస్తూ, ఆయన విజయానికి సహకరించిన కుటుంబ సభ్యులు, పరిశోధన మార్గదర్శకులు, అధ్యాపకులు మరియు యూనివర్సిటీకి కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి చదివి పిహెచ్‌డీ పట్టా సాధించడం గర్వకారణమని, నాగరాజు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు.

నాగరాజు సాధించిన ఈ డాక్టరేట్ కేవలం ఒక విద్యా పట్టా మాత్రమే కాకుండా పేదరికాన్ని అధిగమించి, పట్టుదలతో లక్ష్యాన్ని చేరుకున్న విజయానికి ప్రతీకగా నిలిచింది.

# ప్రభుత్వ విద్యకు కార్పొరేట్ స్థాయి ప్రమాణాలు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.

శుక్రవారం వనపర్తి ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్వగలిగే గొప్ప ఆస్తి నాణ్యమైన విద్యేనని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

తెలంగాణలో విద్యా రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులు సైతం కార్పొరేట్ విద్యార్థులతో సమానంగా పోటీ పడేలా ప్రభుత్వ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా నాయకులు బ్రహ్మం చారి, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడకు అరుదైన గౌరవం.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధికారిక జడ్జిగా మాస్టర్ మధు

- గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మాస్టర్ మధు

**మిర్యాలగూడ సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.**




మిర్యాలగూడకు చెందిన బి ఎం ఎస్ మార్షల్ ఆర్ట్స్ ఆకడమి వ్యవస్థాపకులు మాస్టర్ మధుకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 16న చెన్నైలో నిర్వహించనున్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమానికి అధికారిక జడ్జిగా మాస్టర్ మధు ఎంపికయ్యారుమిర్యాలగూడ,

నల్గొండ జిల్లా నుంచి తొలిసారిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమానికి అధికారిక జడ్జిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందని మాస్టర్ మధు తెలిపారు. ఈ అవకాశం తనకు లభించడం బిఎంఎస్ మార్టిన్ ఆర్ట్స్ ఆకా డమి తో పాటు మిర్యాలగూడ పట్టణానికి కూడా ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా బి ఎం ఎస్ మార్టిల్ అకాడమీ నుంచి 22 మంది విద్యార్థులు ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు మాస్టర్ మధు తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో, క్రమశిక్షణతో కార్యక్రమానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా అకాడమీ విద్యార్థులు, తల్లిదండ్రులు, శిక్షకులు మాస్టర్ మధుకు అభినందనలు తెలిపారు. మిర్యాలగూడ నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించేందుకు తమ అకాడమీ కృషి కొనసాగిస్తుందని మాస్టర్ మధు పేర్కొన్నారు.

# నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి చాలువాతో సన్మానం చేసిన టిఆర్ఎస్ మండల నాయకులు అజ్జు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న మొగిలిపాగ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అజ్జు ఈరోజు మర్యాదపూర్వకంగా నూతన ఎస్సై శ్రీకాంత్ రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేసినారు.

## యూరియా కోసం రైతులు పడుతున్న ప్రయాసం

- అధికారులకు కనిపించడం లేదా
- రెండు మూడు ఫోన్లతో బుక్ చేసిన
- గంటల తరబడి బుకింగ్ కావడం లేదు




**ఆగస్టు 14 (సీ కే న్యూస్) చేగుంట** :యూరియా బుకింగ్ కోసం రైతులు పడుతున్న పాట్లు అంతా ఇంత కాదు, ప్రభుత్వ అధికారులకు మనవి, జంగారాయి గ్రామానికి చెందిన రైతులు బాబు కుమార్ మాట్లాడుతూ పిఏసిఎస్ కు యూరియా రావడంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు కీలకమైన యూరియా కోసం రైతులు యూరియా కోసం బుక్ చేసిన బుక్ కాకపోవడం రైతులు పడుతున్న ఇబ్బందులు, రైతులు పడుతున్న ప్రధాన ఇబ్బందులు బుకింగ్ సమస్యలు
యాప్ పని చేయడం లేదు సర్వర్ డౌన్, ఓటిపి రావడం లేదు, లాగిన్ అవ్వడం లేదు
నెట్ సమస్ గ్రామాల్లో నెట్ స్లోగా ఉండడం వల్ల గంటలు కూర్చున్నా బుక్ కావడం లేదు
ఇంటి వద్ద బుక్ కావడం లేదు కారణం సిగ్నల్ అందడం లేదు అనుకోని వారి
వ్యవసాయ క్షేత్రాల వద్దకు వచ్చి బుక్ చేసిన బుక్ కావడం లేదు, ఇది రైతుల దీనస్థితి
ముఖ్యంగా
వృద్ధులకు స్మార్ట్ ఫోన్ తెలియదు ఏళ్లు దాటిన వృద్ధులు ఎంతోమంది చదువురాని రైతులు ఉన్నారు, రైతులకు చదువు రాని వారికి యాప్ వాడడం కష్టం,
దుకాణాల వద్ద ఇబ్బందులుస్టాక్ లేదు బుక్ చేసినా దుకాణంలో సరుకు అందడం లేదు,
ఇప్పటికైనా రైతులకు అందించవలసిన ఎరువులను సకాలంలో అందించి
మా పంటను కాపాడండి. మమ్మల్ని ఆదుకోండి అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను కోరుకుంటూ ఇప్పటికైనా బుకింగ్ యాప్ వద్దు, అంటూ మొర పెట్టుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో రైతులు, ఏ బాబు కుమార్, సిహెచ్ ఎల్లం, డి బాలరాజ్, డి మహేష్ గౌడ్, బి శ్యామ్, సిహెచ్ పాల్గొన్నారు పాల్గొన్నారు,

## ఆగస్టు 17 నుంచి మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి




**సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయాలతో పాటు ఇకపై ప్రతి మండల కేంద్రంలోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి మండలంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.
ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. తహసీల్దార్‌తో పాటు అన్ని శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజావాణికి హాజరై ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.
మండల ప్రజావాణి కార్యక్రమానికి అవసరమైన పోర్టల్, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయని, ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, ఫిర్యాదులను మండల స్థాయి ప్రజావాణిలో సమర్పించి పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ.

- డ్రైవింగ్ చేసేవాళ్లు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి,డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి వారి సిబ్బందితోవాహనాలు తనిఖీలు నిర్వహించినారు.
ఎస్ఐ మీడియాతో మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని పది ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించాలని బండి కాగితాలు లేకుండా బండీ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని అధిక స్పీడు డ్రైవింగ్ చేయరాదని మాట్లాడారు.

## తెలంగాణ ఉద్యమకారిణి డాక్టర్ మేడం లక్ష్మీకాంతమ్మకు ప్రైడ్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్, పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారిణి డాక్టర్ మేడం లక్ష్మీకాంతమ్మకు "ప్రైడ్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు" అందజేశారు. ఈ అవార్డును హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వేదికగా ప్రదానం చేయడం గర్వకారణమని డాక్టర్ లక్ష్మీకాంతమ్మ సంతోషం వ్యక్తం చేశారు.
మహిళలు, యువతీ యువకులు, పురుషులు, ఒంటరి మహిళలు, పొదుపు సంఘాల సభ్యుల్లో సామాజిక చైతన్యం తీసుకురావడంలో డాక్టర్ లక్ష్మీకాంతమ్మ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. ఆటపాటలు, జానపద గేయాలు, బుర్రకథలు, సామాజిక సమస్యలపై ఉద్యమాల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ, పేద కుటుంబాలకు సమస్యల పరిష్కార మార్గాలను సూచిస్తున్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు అవగాహన కల్పిస్తూ అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో రఘునాథపాలెం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో క్లస్టర్లను ఏర్పాటు చేసి పొదుపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఒక్కో క్లస్టర్‌లో మహిళలు నెలకు రూ.200 చొప్పున పొదుపు చేస్తూ, అవసరమైన సభ్యులకు రుణాలు అందించుకునే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఈ పొదుపు ద్వారా కుటుంబ అవసరాలను తీర్చుకోవడంతో పాటు పిల్లలను చదివించుకునేలా మహిళలను ప్రోత్సహిస్తున్నారు.
రఘునాథపాలెం గ్రామంలోని వివిధ క్లస్టర్లలో మహిళలు గణనీయమైన మొత్తంలో పొదుపు చేశారు. క్రాంతి క్లస్టర్‌లో సుమారు 50 మంది మహిళలు రూ.25 లక్షలు, సిరి క్లస్టర్‌లో 20 మంది మహిళలు రూ.2 లక్షలు, ఆదర్శ క్లస్టర్‌లో 30 మంది మహిళలు రూ.5,45,930, మరో క్లస్టర్‌లో 40 మంది మహిళలు రూ.20 లక్షలు పొదుపు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కైకొండాయిగూడెం గ్రామంలో 40 మంది మహిళలు రూ.22 లక్షలు పొదుపు చేశారు.
ఈ పొదుపు మొత్తాలను బ్యాంకుల్లో మాత్రమే ఉంచకుండా, గ్రామంలోనే క్లస్టర్ల వారీగా నిర్వహిస్తూ అవసరమైన మహిళలకు రుణాలుగా అందిస్తున్నారు. సాధారణంగా ఒక్కొక్కరికి రూ.50 వేల వరకు రుణం అందించి, నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఏడాది వ్యవధిలో తిరిగి గ్రూపుకు చెల్లించే విధానాన్ని అమలు చేస్తున్నారు. రెండు గ్రామాల్లోని మహిళా సంఘాల ద్వారా సుమారు రూ.75.45 లక్షల పొదుపు జరిగినట్లు తెలిపారు. సుమారు 240 మంది మహిళలు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.
చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు, నాగిలిగొండ గ్రామాలతో పాటు బోనకల్లు మండలంలోని తోటికుంట్ల గ్రామంలోనూ మహిళలు, యువతీ యువకులు, పురుషులు, చిన్నారుల కోసం వివిధ సామాజిక చైతన్య కార్యక్రమాలను డాక్టర్ లక్ష్మీకాంతమ్మ నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, విద్య, కుటుంబ సంక్షేమం, సామాజిక అవగాహన వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరుస్తున్నారు.
సామాజిక సేవా రంగంలో ఆమె చేసిన కృషికి ఇప్పటికే మదర్ థెరిసా అవార్డు, కీర్తి పురస్కారం, ఉగాది పురస్కారం, నంది అవార్డు, అంబేద్కర్ అవార్డు, డాక్టరేట్, బెస్ట్ సోషల్ వర్క్ అవార్డు తదితర అనేక పురస్కారాలు అందుకున్నారు.ఆగస్టు 13న జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాల్, పుడమి సాహితీ వేదికకు చెందిన డాక్టర్ చిలుముల బాలిరెడ్డి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్‌కు చెందిన డాక్టర్ అద్దంకి రాజా, దక్షిణ కొరియా షూ తయారీ సంస్థ డైరెక్టర్ కింగ్డమ్ యోప్, పారిశ్రామికవేత్త యామినేని ఉప్పల్‌రావు, రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు గంధం రాములు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రొయ్యూరు శేషశాస్త్రి, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ జాతీయ ఉపాధ్యక్షులు గొల్లమందల దానయ్య తదితరులు పాల్గొని డాక్టర్ లక్ష్మీకాంతమ్మకు ప్రైడ్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డును అందజేశారు.
ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ లక్ష్మీకాంతమ్మను అభినందించి, మహిళా సాధికారత, సామాజిక చైతన్యం కోసం ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు.

## రైతు పొలంలో వ్యవసాయ కుంట పనులకు శ్రీకారం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో జల నిధి రైతు ఫార్మర్ ఫండ్ పథకం కింద తిరుమలాపురం గ్రామంలో వ్యవసాయ కుంట నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామానికి చెందిన రైతు చింతల రామారావు పొలంలో 12 ఐ 12 కొలతలతో వ్యవసాయ కుంట నిర్మించేందుకు భూమిపూజ నిర్వహించారు.
గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతులకు నీటి భద్రత కల్పించడంతో పాటు వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు వ్యవసాయ కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.
ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని తమ పొలాల్లో నీటి వనరులను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ కుంటల నిర్మాణంతో వర్షపు నీరు వృథా కాకుండా నిల్వ చేసుకోవచ్చని, పంటలకు అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
రైతు చింతల రామారావు మాట్లాడుతూ తన పొలంలో వ్యవసాయ కుంట నిర్మాణానికి సహకరించిన అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గోగుల నరసింహారావు, మడిపల్లి రామకృష్ణ, ఉపాధి కూలీలు,గ్రామ ప్రజలు, రైతులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో విషాదం పాముకాటుతో చిన్నారి మృతి

**షాద్నగర్ నియోజకవర్గం సి.కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 14:**రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామానికి చెందిన వరికుప్పల రవి, వయస్సు 30 సంవత్సరాలు, స్వస్థలం నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం తేటిపల్లి గ్రామం కాగా, జీవనోపాధి నిమిత్తం కొరకు కుటుంబంతో కలిసి కొత్తూరు మున్సిపాలిటీలో జీవనోపాధి నిర్వహిస్తున్నాడు కొత్తూరులో నివసిస్తూ, స్థలం లీజుకు తీసుకుని బ్రిక్స్ తయారీ కేంద్రం నిర్వహిస్తున్నాడు.
తేదీ 13.08.2026న రాత్రి భోజనం అనంతరం సుమారు 21:30 గంటలకు రవి, అతని భార్య అనిత, పెద్ద కుమార్తె జెస్సి, చిన్న కుమార్తె హరిణి (వయస్సు 4 సంవత్సరాలు) కలిసి నిద్రించారు. తేదీ 14.08.2026న అర్ధరాత్రి సుమారు 00:30 గంటలకు, చిన్నారి హరిణి కుడి తొడపై ఏదో కరిచినట్లు బాధతో ఏడవడంతో కుటుంబ సభ్యులు నిద్రలేచి పరిశీలించారు. ఇంట్లో కట్లపాము కనిపించడంతో, చిన్నారి కుడి తొడపై పాము కాటు గుర్తులు ఉన్నట్లు గుర్తించారు వెంటనే చిన్నారిని చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు ఉస్మానియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. అనంతరం చిన్నారిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఉదయం సుమారు 03:00 గంటలకు వైద్యులు పరీక్షించి చిన్నారి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ప్రాథమిక సమాచారం మేరకు పాముకాటు కారణంగానే చిన్నారి హరిణి మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ మరణంపై కుటుంబ సభ్యులకు ఎలాంటి అనుమానం



లేదని తండ్రి వరికుప్పల రవి తెలిపారు. ఘటనపై తదుపరి విచారణ కొనసాగుతోంది.

## శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం కమిటీ సమీక్ష సమావేశం.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 14.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న దైవ క్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ ధర్మకర్తలు కమిటీ సభ్యులు గుడి చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో.
దేవస్థానం అభివృద్ధి పైన సమీక్ష సమావేశం నిర్వహించినారు.
ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పాల్గొని ముందుగా మత్స్యగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.
గుడి అభివృద్ధి గురించి సమీక్ష సమావేశం నిర్వహించినారు.
మీడియా ద్వారా గుడి చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ గుడి అభివృద్ధికి దాతలు ఎన్నారై దాతలు, భక్తులు , వ్యాపారవేత్తలు, గుడి అభివృద్ధికి విరాళ దాతలుగా ముందుకు రావాలని,మీడియా ద్వారా కోరినారు. తదనంతరం చైర్మన్ ను ధర్మకర్తలు శాలువాతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి

- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ
- రేపు అమీర్పేట్ లో యువ సమ్మేళనం
- ఎమ్మె సత్యనారాయణకు ఆహ్వానించిన ఆర్ఎస్ఎస్ సభ్యులు



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 14 :**యువత సన్మార్గంలో నడవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. రేపు అమీర్పేట్ లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు కార్యక్రమానికి రావాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ ను ఆర్ఎస్ఎస్ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కడల శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశాలలో పాల్గొన్న మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- షాద్నగర్లో పలువురి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 14** : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వెంకమ్మగూడ,వీర్లపల్లి,మామిడిపల్లి గ్రామాల్లో,అలాగే షాద్నగర్ పట్టణంలోని నోబెల్ కాలనీలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులైన నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ ,బండ నర్సింలు,పాలకొండ శ్రావణ్ గౌడ్,వెంకట్ చారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఇళ్లలో సుఖసంతోషాలు విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ విట్టల్,కౌన్సిలర్ అనితా రఘునాథ్ యాదవ్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,పోమాలపల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ యుగేందర్,మాజీ ఎంపిటిసి కాట్న రవీందర్,ఉప సర్పంచులు విక్రం రెడ్డి,నాగయ్య,మాజీ ఉపసర్పంచ్ సత్య నారాయణ,నర్సప్పగూడ కంటెస్టెంట్ సర్పంచ్ కవితకర్ణప్ప,చేగుర్ కాంటెస్టెడ్ సర్పంచ్ మల్లేష్ గౌడ్,నాయకులు రఘుపతి రెడ్డి,అశ్రప్,రమేష్ గౌడ్,శివ చారి,అశోక్,రవి,చీపిరి క్రిష్ణ,శ్రీను,మల్లేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతానికి వీవో కార్యాలయం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో బొప్పారం గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నిర్మిస్తున్న వీవో కార్యాలయ భవన స్లాబ్ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ షేక్ రహమతుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా సర్పంచ్ షేక్ రహమతుల్లా మాట్లాడుతూ.. మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణా తరగతులు నిర్వహించేందుకు వీవో కార్యాలయ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, మహిళా సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని పేర్కొన్నారు.

మహిళా సంఘాలకు అవసరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు ఒకే వేదికపై నిర్వహించుకునే అవకాశం కలగడంతో సంఘాల పనితీరు మరింత మెరుగుపడుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రఘు, షేక్ సిలార్ సాహెబ్, బోయ శీను, రేఖం వెంకటేశ్వర్లు, ఉపేందర్, షేక్ సొందు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వరంతో విద్యార్థిని మృతి



**మహబూబాబాద్ జిల్లా సికె న్యూస్ ( పతినిధి:దుర్గం మురళి ఆగస్టు 14**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధినగర్ గ్రామంలో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకులంలో విషాదం చోటుచేసుకుంది.

గంగారం మండలం బావురుగొండ గ్రామానికి చెందినవజ్జ నాగేశ్వరావు కుతురు వజ్జ లిఖిత వయస్సు (18) గురుకులంలో ఇంటర్ సెకండ్ ఇయర్ బైపీజ చదువుతోంది. గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న లిఖిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయాదవ్

- హాజరైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్
- నోబుల్ కాలనీలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 14:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల రిపోర్టర్ నమస్తే తెలంగాణ ఆంజనేయులు గౌడ్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఆంజనేయులు గౌడ్ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ నోబుల్ కాలనీలో నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, కొత్తూరు మండల్ రిపోర్టర్స్ అదేవిధంగా నందిగామ మండల్ రిపోర్టర్స్ షాద్నగర్ నియోజకవర్గ రిపోర్టర్స్ వివిధ మండల రిపోర్టర్స్ హాజరై నూతన గృహ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి,వారి కొత్త ఇల్లు ఆనందం,ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిత్యం కళకళలాడాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా



జ్యోతి రిపోర్టర్ మధు గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,డ్రైవర్ లక్ష్మణ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గట్టు మండలం ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం

గట్టు మండలంలో పరిధిలో పెంచికల పాడు గ్రామం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.

గట్టు మండలంలో పరిధిలో పెంచికల పాడు గ్రామానికి చెందిన

మాల సుమిత్ర w/శ్రీ మాల రాజు కు మంజూరు కావడం జరిగినది.నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది .

నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .

ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ....

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగినది.

గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు.

ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .....

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ...

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి గారికి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ రామకృష్ణ రెడ్డి, సర్పంచ్ , నాయకులు హనుమంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంతోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులో చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్ట్

- వైన్ షాపు షట్టర్ పగులగొట్టి మద్యం, నగదు చోరీ.
- చోరీ చేసిన బైక్పై వెళ్తుండగా నిందితుడిని పట్టుకున్న పోలీసులు.
- నిందితుడి వద్ద నుంచి బైక్, 3 మద్యం సీసాలు, రూ.400 నగదు, మొబైల్ ఫోన్ స్వాధీనం.
- బోథ్ సీఐ డి. గురుస్వామి

**ఆదిలాబాద్ జిల్లా, సీకే న్యూస్ ప్రతినిధి**

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా బైక్పై వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, వైన్ షాపు చోరీ కేసు వెలుగులోకి వచ్చింది.

నాందేడ్ జిల్లా ఉమ్రి ప్రాంతానికి చెందిన శంకర్ మెరీబా నవేమార్ (35) ను విచారించగా, మహమూద్ అనే మరో వ్యక్తితో కలిసి సోనాల గ్రామంలోని వైన్ షాపులో చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడు. ఐరన్ రాడ్తో వైన్ షాపు షట్టర్ను పగులగొట్టి లోపలికి ప్రవేశించి మద్యం సీసాలు, రూ.2,500 నగదు, చోరీ చేసినట్లు వెల్లడించాడు.

అలాగే చోరీకి ముందు సోనాల ప్రాంతంలో ఒక బైక్ను



దొంగిలించి, అదే బైక్పై వైన్ షాపు వద్దకు వెళ్లి చోరీకి పాల్పడినట్లు నిందితుడు తెలిపాడు.

నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన వాహనం , 3 మద్యం సీసాలు, రూ.400 నగదు, మొబైల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు మహమూద్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కేసును ఛేదించారు నిందితుడిని పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ హఫీజ్, కానిస్టేబుల్ శ్రీకాంత్ ని అభినందించారు.

# తిరుమలాపురంలో నేడు జెండా వందనం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 9 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పెద్దలు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రముఖులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ జెండా వందన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

## ఆర్థిక సహాయం 10,000/- రూ అందించి పలు కుటుంబాలకు అండగా నిలిచిన "కోరం సురేందర్" గారు.



**సికె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.**టేకులపల్లి మండలం పెట్రాం చెలక గ్రామానికి చెందిన ఈసం ముచ్చ రాజు ఇటీవల మృతిచెందగా, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి ం5,000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు.

అలాగే కొప్పురాయి గ్రామంలో ఇటీవల మృతిచెందిన గోగ్గల హనుమంతు కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 5,000 ఆర్థిక సహాయం అందించారు. దశదిన కర్మకు అవసరమైన బియ్యాన్ని కూడా అందజేశారు.

కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ, మానవత్వాన్ని చాటుకుంటున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ గారు పలువురికి భరోసా కల్పిస్తున్నారు. సీకే న్యూస్ ప్రతినిధి ఇల్లందు

ఈ కార్యక్రమంలో సర్పంచులు చింత కళ్యాణ్,ఈసం రాజేశ్వరి,మార్కెట్ డైరెక్టర్ జార సమ్మక్క,యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ భూక్యా వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్దార్, రవీందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు గౌరవ శ్రీ షబ్బీర్ అలీ గారికి స్వాగతం పలికిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు.





**ఆదిలాబాద్ జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి...**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు గౌరవ శ్రీ షబ్బీర్ అలీ గారికి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ గారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ షబ్బీర్ అలీ గారికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారు, ఓబీసీ జిల్లా చైర్మన్ అంబకంటి అశోక్ గారు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ గౌడ్ గారు, డీసీసీ జనరల్ సెక్రటరీ బండి దేవిదాస్ చారి గారితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి:జిల్లా కలెక్టర్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా గుట్టలు, ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఐడిఓసిలోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో మట్టి తవ్వకాలపై ప్రీ ఆక్షన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుట్టల నుంచి అనధికారికంగా మట్టి తవ్వకాలు జరిపే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడెక్కడ గుట్టలు ఉన్నాయో వాటిని బ్లాక్లుగా విభజించి మైనింగ్, జియో లాజికల్ శాఖల సమన్వయంతో నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలకు వేలంపాట ద్వారా నిర్దేశిత సమయానికి లీజును ఖరారు చేస్తూ అనుమతులు మంజూరు చేయాలన్నారు. మట్టి తవ్వకాలకు అధికారికంగా అనుమతులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. జనావాసాలు ఉండే ప్రదేశాలకు కనీసం 200 మీటర్ల దూరంలోనే మట్టి తవ్వకాలు జరగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, మైనింగ్ ఏడి ఆనంద్, సర్వే ఏడి నూకరాజు, భూగర్భ జల శాఖ డిడి మోహన్, తహసిల్దారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాల్వకు నీరు విడుదల చేయాలి

- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- సాగునీరు ఇవ్వకపోతే రైతుల తిరుగుబాటు తప్పదు'
- రేవంత్ రెడ్డి మీద, ఉత్తంకుమార్ రెడ్డి మీద తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన భాస్కరరావు




**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి** నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి ఎడమ కాల్వకు వానాకాలం సాగునీటిని వెంటనే విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి అన్ని డ్యాంలు నిండుగా ఉన్నాయని, శ్రీశైలం ప్రాజెక్టులో 872 అడుగుల నీరు ఉందని, మరో ఏడు అడుగులు అయితే ప్రాజెక్టు నిండుతుందని, ఈ దశలో అక్కడ విద్యుత్ తయారు చేసి సాగర్ ప్రాజెక్టుకు వదిలినట్లయితే ఆ నీటితో ఎడమ కాల్వకు రెండు పంటలకు నీటి విడుదల చేయవచ్చన్నారు. అదే విధంగా తాగునీటికి కూడా కొరత ఉండదని తెలిపారు. నీటి పారుదల శాఖ మంత్రి జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నా కూడా నీటి విడుదలపై నోరు మెదపడం లేదని, అదే ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, భట్టి విక్రమార్కతోపాటు నల్లగొండ జిల్లా ఆయకట్టు పరిధిలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బీఎల్ఆర్, పద్మావతి ఉన్నారని, సాగునీటిపై వీరు ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎల్‌నినో ఏర్పడింది, నీటి కొరత ఉంటుందని అవగాహన లేకుండా శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ తయారీని నిలిపివేశారని, ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించిన సందర్భంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ తయారు చేసి నాగార్జునసాగర్‌కు నీటి విడుదల చేశారని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ దశలోనే కేవలం విద్యుత్ తయారీ, నీటి నిల్వ కోసమే ఏర్పాటు చేశారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో శ్రీశైలం ప్రాజెక్టు నీటిని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా అక్రమంగా నీటిని తరలిస్తున్నారని, ఈ విషయాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారని తెలిపారు. అక్రమ నీటి తరలింపుపై ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సోయి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి విడుదల విషయంలో నిర్లక్ష్యం చేస్తే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి విడుదలపై సలహాలు స్వీకరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీటి విడుదల చేయనట్లయితే రైతులతో కలిసి ఛలో సాగర్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ డ్డి, హాతీరాం, అన్నభీమోజు నాగార్జునచారి, నామిరెడ్డి కరుణాకర్రెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి, ఎండి. యూసుఫ్, ఇలియాస్, పాచ్చునాయక్, వినోద్, రవీందర్, షోయబ్, పద్మావతి, రమాదేవి ఉన్నారు.

# మిర్యాలగూడ కళాకారులకు అండగా ఉంటా...




ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**నల్గొండ జిల్లా సీకే న్యూస్ జిల్లా ప్రతినిధి:**కళాకారులకు కళాపోషకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్ లో జరిగిన పాటతో ఒక పూట. కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కళాకారులను గుర్తించి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు తమవంతు కృషి చేస్తామని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించేందుకు కమిటీ వేసినందున కమిటీలో కళాకారులకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు గ్రామీణ స్థాయి కళాకారులను ప్రోత్సహించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లేలా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాదుగుల శ్రీనివాస్,నకిరేకంటి కిరణ్ కుమార్ బంజార ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్,మారం శ్రీనివాస్,బంటు వెంకటేశ్వర్లు,సర్పంచ్ బెజ్జం సాయి, బొప్పాని నాగేష్,జయరాజు, దుర్గయ్య,వేణు, ఇలియాస్, రేగురి ప్రతాప్, కలకొండ శ్రీనివాస్,అరుణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముస్తాబైన జిల్లా కలెక్టరేట్.





**అనకాపల్లి, సీకే న్యూస్ ఆగస్టు 14:**80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్ పరిసరాలను జాతీయ జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం వేళల్లో విద్యుత్ దీపాలతో కలెక్టరేట్ భవనం, ప్రాంగణం మరింత ఆకర్షణీయంగా కనిపించేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశారు. దేశ భక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ప్రాంగణంలో త్రివర్ణ పతాకాలను ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. జాతీయ పతాకం, దేశభక్తి సందేశాలతో అలంకరించిన కలెక్టరేట్ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పెమ్మసాని.





**తెనాలి, సీకే న్యూస్ ఆగస్ట్ 14:**ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా తెనాలి లోని చెంచుపేట ప్రాంతంలో గల 30, 31 వార్డులలో గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో వీరు ప్రజలను నేరుగా కలిసి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమం వివరాలను తెలియజేస్తూ, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం అనంతరం పెమ్మసాని విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో ఒకవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పరుగులు పెడుతున్నాయి అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో లబ్ధిదారులకు రూ. 4 వేల పెన్షన్లను అందిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు, తదితర సంక్షేమాలను అందరికి ప్రజలకు అందిస్తున్నాము.

ప్రజలకు తాగు - సాగునీరుకు ఉపయోగపడే విధంగా హంద్రీనీవా, బనకచర్ల, పోలవరం, గుంటూరు ఛానల్ వంటి ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులను తీసుకువస్తున్నాము. అయినా సరే ప్రజలకు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా?, పథకాలు అందుతున్నాయా లేదా?, వంటి ఇబ్బందులను స్వయంగా తెలుసుకునేందుకు ఈ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం తెనాలిలో 150 నివాసాలను స్వయంగా పరిశీలించి, వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నాము. కూటమి ప్రభుత్వ పనితీరు పై 90% కు పైగా ప్రజలు సంతృప్తికర మైన అభిప్రాయాలను వెలిగిచ్చుతున్నారు అని తెలిపారు. అనంతరం ఆలపాటి రాజా మాట్లాడుతూ జూలై 27 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన పై, సంక్షేమం, అభివృద్ధిని అలాగే గత ప్రభుత్వం వైఫల్యాలు, మన ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకం అయ్యేందుకుగానూ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ఈరోజు మన తెనాలిలో పర్యటిస్తున్నారన్నారు. ప్రజల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను ఈ కార్యక్రమంలో భాగంగా తెలుసుకుంటున్నామ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షపు నీరు రోడ్ల పైకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటున్నాం.

- నగరం లోని రవి పెట్రోల్ బంక్ వద్ద డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.
- పనులు నాణ్యతగా చేయలని ఆదేశించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.



**అనంతపురం, సీకే న్యూస్ ఆగస్ట్ 14:**నగరంలో వర్షపు నీరు రోడ్ల పైకి రాకుండా, డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. లక్ష్మీ నగర్ లోని రవి పెట్రోల్ బంక్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు మార్గంలో చిన్న పాటి వర్షానికే నీరు ముందుకు వెళ్లక రోడ్డు పై చేరేది. ఇది వాహనదారులు, స్థానికులకు తీవ్ర ఇబ్బంది కల్గించేది. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇటీవల దీని పై దృష్టి సారించి ఇక్కడ శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేశారు. ఖర్చుకు ఏమాత్రం వెనుకడుగు వేయకుండా భారీ పైప్ లైన్లతో డ్రైనేజీ నీరు ఎంత వచ్చినా సాఫీగా ముందుకు వెళ్లే విధంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనుల్లో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు జరగాలని ఆదేశించారు. అలాగే పనులు వేగవంతంగా నాణ్యతగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ గత కొన్నేళ్లుగా ఉన్న సమస్యను ఎవరూ పట్టించు కోలేదన్నారు. ప్రజల ఇబ్బంది దృష్ట్యా ఇక్కడ శాశ్వత పరిష్కారం చేపట్టామన్నారు. ఇప్పటికే నగరంలో చాలా చోట్ల ఇలాంటి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



# నేనూ బాధితుడినే..


అక్కినేని నాగార్జున సైబర్ నేరాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సురక్ష కా తిరంగా' అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని.. డిజిటల్ మోసాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో చెప్పడానికి తన వ్యక్తిగత జీవితంలో ఎదురైన భయానక అనుభవాన్ని వివరించారు. కొన్నేళ్ల క్రితం సైబర్ కేటుగాడు బ్యాంకు అధికారిలా ఫోన్ చేసి నమ్మించే ప్రయత్నం చేశాడు. విదేశాలకు అక్రమంగా డ్రగ్స్ పార్సిల్ పంపారంటూ నా ఫ్యామిలీని భయభ్రాంతులకు గురిచేశాడు. ఏకంగా 6నుంచి 7 గంటలపాటు తనను 'డిజిటల్ అరెస్ట్' రూపంలో మానసిక వేదనకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఇక ఫోన్ హ్యాక్ అవుతుందనే భయం తనలో ఎప్పుడూ ఉంటుందని నాగార్జున స్పష్టం చేశారు. ఈ కారణంగానే తాను ఎంతో జాగ్రత్తగా ఉంటానని, ప్రతి పదిహేను రోజులకు ఒకసారి తన మొబైల్ పాస్‌వర్డ్‌ను మార్చేస్తానని చెప్పారు. అంతేకాకుండా భద్రతా కారణాల రీత్యా తన ఫోన్‌లో ఎలాంటి వ్యక్తిగత ఫొటోలను కూడా సేవ్ చేసుకోనని వెల్లడించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో కలిసి సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అందరిలోనూ అవగాహన కల్పించారు.



హో స్టార్!

# మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన రా అండ్ రస్టిక్ రూరల్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సమర్పణలో 'జోజో' అనే చిత్రం రాబోతుంది. "మనోభావాల బ్యాచ్ దూరంగా ఉండండి" అనే క్యాప్షన్‌తో విడుదలైన సినిమా కాన్సెప్ట్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎలాంటి నిబంధనలను పట్టించుకోకుండా, కేవలం అన్‌ఫిల్టర్డ్ ఫన్ కోరుకునే యూత్, మాస్ ఆడియెన్స్ కోసం మూవీని తెరకెక్కిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ చిత్రంలో కృష్ణ కమల్, మాహి శ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పూర్తి పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో సాగే ఈ విభిన్న కథాకథనాలు, వారి మధ్య వచ్చే రొమాంటిక్ సన్నివేశాలు చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. దేవా కట్టా దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా, రైటింగ్ పార్ట్‌నర్‌గా పని చేసిన లియో కిరణ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. 'ప్రస్థానం', 'మయసభ', 'అప్పట్లో ఒకడుండేవాడు', 'నీది నాది ఒకే కథ' వంటి విలక్షణ చిత్రాలను అందించిన విజయ్ కృష్ణ లింగం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాకు గుళ్లపల్లి కుమార్ ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లెటూరి నేపథ్యంలో ఎలాంటి మొహమాటం లేని వినోదాన్ని పంచేందుకు రా అండ్ రస్టిక్ చిత్రం సర్వం సిద్ధం చేసుకుంటోంది.




# రెండు జతలతో హాలిడే ట్రిప్..

నటి సమంత ప్రస్తుతం ప్రెగ్నెన్సీలో ప్రతి క్షణాన్నీ ఆస్వాదిస్తున్నారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్ ఉండే సామ్.. తాజాగా క్యూట్ ఫొటోను పంచుకున్నారు. "నా దగ్గర చాలా డ్రెస్‌లు ఉన్నాయి. కానీ, ఇప్పుడు నాకు అవేవీ సరిపోవడం లేదు. ఆ విషయం తెలిసి 'మినీ బ్రేక్ డౌన్' వచ్చింది. రెండు సెకన్లు కంగారు పడ్డాను. ఏదేమైనా.. ఈ హాలిడేకి కేవలం రెండు జతల డ్రెస్‌లు మాత్రమే సర్దేస్తున్నా" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాతృత్వం గురించి సమంత మాట్లాడారు. తాను ఈ క్షణాల కోసం ఎంతో ఎదురు చూసినట్టు చెప్పారు. "అమ్మ' అనే పిలుపు కోసం ఎంతో పరితపించాను. ఈ ప్రయాణంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నాను. ప్రతి రోజూ కొత్తగా అనిపిస్తోంది" అన్నారు. ప్రస్తుతం సమంత కొంతకాలం సినిమాల నుంచి విరామం తీసుకున్నారు.




# కియారాకు.. బాడీగార్డ్‌ని అయిపోయా

సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్'.. మరికొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారాపై మరోసారి ప్రశంసలు కురిపించారు. "కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగుకు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతోపాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్లోనే ప్రత్యేకంగా నిలుస్తుంది" అని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ప్రజలు కచ్చితంగా కియారను అభినందిస్తారని. ఆ నమ్మకం తనకు ఉందన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైం 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలున్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై భారీస్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.







# కెరీర్‌కు కలిసొచ్చేనా?

సీనియర్ నటుడు మంచు మోహన్‌బాబు గత కొన్నేళ్లుగా చాలా జాగ్రత్తగా సినిమాలు ఎంచుకుంటూ, పలు అవకాశాలను తిరస్కరిస్తూ వచ్చారు. 'బుజ్జిగాడు', 'యమదొంగ', 'మహానటి' వంటి చిత్రాల్లో ఆయన పోషించిన పాత్రలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఇటీవల ఘట్టమనేని వారసుడు జయకృష్ణ అరంగేట్రం చేసిన 'శ్రీనివాస మంగాపురం'లో ఆయన కీలక పాత్ర పోషించినప్పటికీ, ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశ పరిచింది. అందులో మోహన్‌బాబు క్యారెక్టర్ డిజైన్ అరకొరగానే ఉండటంతో ఆ ప్రయత్నం విఫలమైంది. ఇప్పుడు నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ది ప్యారడైజ్'లో మోహన్‌బాబు అత్యంత కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ కథను మలుపు తిప్పేదిగా ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే విడుదలైన మోహన్‌బాబు ఫస్ట్ లుక్‌కి అద్భుతమైన రెస్పాన్స్ రాగా, నటుడిగా ఆయన కెరీర్‌కు ఈ చిత్రం చాలా కీలకమని విశ్లేషకులు భావిస్తున్నారు.



# శర్వా.. బ్లడ్‌ఫెస్ట్

శర్వానంద్ హీరోగా, సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'భోగి'. ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. తాజాగా చిత్రానికి సంబంధించిన సాలిడ్ అప్‌డేట్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ సినిమాకు సంబంధించిన భారీ, యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయినట్లు చిత్ర బృందం ప్రకటించింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ శర్వానంద్ పడుతున్న శ్రమ, ఆయన పెర్ఫార్మెన్స్ అద్భుతంగా రాబోతోందని, రోజురోజుకూ ఈ ప్రాజెక్ట్ మరింత గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా రూపుదిద్దుకుంటోందని మేకర్స్ ఉత్సాహంగా తెలియజేశారు. 'శర్వా-సంపత్ బ్లడ్ ఫెస్ట్'గా రాబోతున్న చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మాస్ అండ్ రా యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఫిలిం వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# డబుల్ క్లాష్ తప్పదా?

టాలీవుడ్, కోలీవుడ్ సూపర్ స్టార్లు చిరంజీవి, రజినీకాంత్ బాక్సాఫీస్ వద్ద ఎదురెదురుగా తలపడటం ఎప్పుడూ అత్యంత ఆసక్తికరమైన విషయమే. గతంలో 'భోళాశంకర్', 'జైలర్' చిత్రాలతో క్లాష్ అయిన ఇద్దరు లెజెండ్స్.. ఇప్పుడు మళ్లీ రాబోయే దసరా, సంక్రాంతి రేసుల్లో పోటీ పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే అక్టోబర్ 15న 'జైలర్-2' విడుదల కానున్నట్టు అధికారికంగా ప్రకటించగా, మరోవైపు వాయిదాలు పడుతూ వస్తున్న చిరంజీవి 'విశ్వంభర'ను అక్టోబర్ 16న దసరా కానుకగా తీసుకొచ్చేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న దీనిపై క్లారిటీ వచ్చే అవకాశముంది. దసరా క్లాష్ మాత్రమే కాకుండా, 2027 సంక్రాంతి బరిలోనూ వీరిద్దరూ పోటీ పడే సూచనలు కనిపిస్తున్నాయి. కమల్ హాసన్ నిర్మాణంలో రజనీ నటిస్తున్న 'ధర్మన్' చిత్రాన్ని పొంగల్ కానుకగా తేవాలని చూస్తుంటే.. బాబీ కొల్లి దర్శకత్వంలో చిరంజీవి చేయనున్న 'మెగా158' ప్రాజెక్ట్‌ను కూడా సంక్రాంతికే సిద్ధం చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే, బడా సినిమాల విడుదల తేదీలు చివరి నిమిషంలో మారడం సహజమే కాబట్టి, ఈ అరుదైన బాక్సాఫీస్ సమరాల్లో ఏవి చివరి వరకూ రేసులో నిలుస్తాయో అప్పటి వరకూ రకరకాల కథనాలు రాసుకోవడమే.

